RNI NO. TELTEL/2022/83470
manasakshi.in
మనసాక్షి
మీకోసం
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : మల్లె నాగిరెడ్డి

ఆ నియోజకవర్గాల్లో 4 గంటలకే ముగిసిన పోలింగ్

హైదరాబాద్, నవంబర్ 30 , మన సాక్షి :

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని 13 నియోజకవర్గాల్లో ఎన్నికల పోలింగ్ ముగిసింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన 13 నియోజకవర్గాలలో సాయంత్రం నాలుగు గంటలకే పోలింగ్ ముగిసింది. చెన్నూరు, బెల్లంపల్లి ,సిర్పూర్, ఆసిఫాబాద్, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి ,ములుగు, పినపాక , ఇల్లందు, కొత్తగూడెం, అశ్వరావుపేట, భద్రాచలం నియోజకవర్గంలో ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ నాలుగు గంటలకు ముగిసింది.రాష్ట్రవ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా ఉదయం ఏడు గంటలకు అన్ని నియోజకవర్గాల్లో పోలింగ్ మొదలైంది. కాగా అన్ని నియోజకవర్గాలలో సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగుతున్నది. కాగా సమస్యాత్మక ప్రాంతాల్లో సాయంత్రం నాలుగు గంటల వరకే పోలింగ్ అధికారులు అనుమతించారు. దాంతో ఆ 13 నియోజకవర్గాలలో పోలింగ్ ముగిసింది. మిగతా నియోజకవర్గాలలో పోలింగ్ కొనసాగుతుంది. మూడు గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 51.89 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అత్యధికంగా రాష్ట్రంలో మెదక్ లో 69.33% పోలింగ్ నమోదు కాగా హైదరాబాదులో అతి తక్కువ 31.17% మాత్రమే పోలింగ్ నమోదయింది.

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 2. సంచిక : 60 | గురువారం 30 నవంబర్ 2023 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in

ఓటెత్తిన తెలంగాణ

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

హైదరాబాద్ , నవంబర్ 30 , మన సాక్షి :

తెలంగాణ ఎన్నికల్లో జనం పోటెత్తారు. ఉదయం ఏడు గంటలకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో పోలింగ్ ప్రారంభమైంది. ప్రారంభమైన వెంటనే కొంత మందకోడిగా పోలింగ్ సాగినప్పటికీ మధ్యాహ్నం వరకు భారీగానే పెరిగింది. అతి తక్కువగా హైదరాబాద్ లో పోలింగ్ కావడం విశేషం. ఇది ఇలా ఉండగా ముఖ్యమంత్రి తన సొంత గ్రామమైన చింతమడకలో కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి తనయుడు మంత్రి కేటీఆర్ బంజారాహిల్స్ లో నంది నగర్ జి హెచ్ ఎం సి కమ్యూనిటీ హాల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయన సతీమణి పద్మావతి తో కలిసి హుజూర్నగర్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కాచిగూడ లోని దీక్ష హై స్కూల్ పోలింగ్ బూత్ లో కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

తెలంగాణలో ముగిసిన పోలింగ్

బారులు తీరి ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు

హైదరాబాద్, నవంబర్ 30 , మన సాక్షి :

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో 13 నియోజకవర్గాలలో సాయంత్రం నాలుగు గంటలకే పోలింగ్ ముగించారు.ఓటర్లు పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరారు. ఈవీయంలో మొరాయించినచోట ఎన్నికల సిబ్బంది రంగంలోకి దిగి కొత్త ఈవీఎంలను ఏర్పాటు చేసినప్పటికీ అవి కూడా కొన్ని కోట్ల మొరాయించడంతో గంటల పాటు ఓటర్లు క్యూలైన్లలో నిలబడ్డారు.ముఖ్యమంత్రి కేసీఆర్, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పోటీ చేసిన కామారెడ్డిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుని ఉద్రిక్తపరిచితులు దారితీసింది.

వివరాలు ఇలా..

- రాష్ట్రంలోని మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2,290 మంది అభ్యర్థులు పోటీ
- బీఆర్ఎస్ అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్
- 119లో 118లో కాంగ్రెస్.. పాత్తులో ఒక చోట సీపీఐ
- 119లో 111 చోట్ల బీజేపీ.. పాత్తులో భాగంగా 8 స్థానాల్లో జనసేన
- 119లో 19 నియోజకవర్గాల్లో సీపీఎం
- 119లో 107 స్థానాల్లో బీఎస్పీ పోటీ
- రాష్ట్రంలో ఏడుగురు ఎంపీలు, 104 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు, అయిదుగురు ఎమ్మెల్సీలు సహా బరిలో..
- ఎల్బీనగర్‌లో అత్యధికంగా 48 మంది అభ్యర్థులు పోటీలో..
- అతి తక్కువగా బాన్సువాడ, నారాయణపేట నియోజకవర్గాల్లో ఏడుగురు చొప్పున పోటీ
- పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా 55 నియోజకవర్గాల్లో ఒక్కో బ్యాలెట్ యూనిట్, 54 స్థానాల్లో రెండు, పది నియోజకవర్గాల్లో మూడు చొప్పున వినియోగం.

నీటి పంపకాల్లో రాజీ పడే ప్రసక్తే లేదు మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట నవంబర్ 30మనసాక్షి

తెలంగాణ ప్రజలు తమ హక్కు వదులుకోవడానికి సిద్ధంగా లేరని,నీటి పంపకాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదనీ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. సాగర్ వివాదంపై సూర్యాపేటలో మీడియాతో మాట్లాడిన మంత్రి,సాగర్ నీటి విషయంలో మొదటి నుండి ఆంధ్రప్రదేశ్ మొండిగా వ్యవహరిస్తోంది అన్నారు.
చంద్రబాబు , జగన్ ప్రభుత్వాల్లో కృష్ణా నీటి సమస్య కొనసాగుతుంది అన్నారు.కేంద్రం కృష్ణా నీటి పంపకాలలో సరైన నిర్ణయం తీసుకోకపోవడంతోనే సమస్య వస్తుంది అన్నారు.ఆంధ్రప్రదేశ్ మొండి వైఖరితో తోండి చేస్తుంది అన్నారు.ఎట్టి పరిస్థితుల్లో మా రాష్ట్ర వాట నుండి ఒక్క చుక్క కూడా పోనీయం అని తెగేసి చెప్పారు.సాగు తాగు నీటి కొసం మేమంతా సాగర్ పై ఆధారపడి ఉన్నాం అన్నారు.కోట్లాది మంది ప్రజల జీవితాలతో చేలాగాటమాడే పద్ధతిలో ఆంధ్ర వ్యవహారంసరైందికాదన్న మంత్రి ఆంధ్ర తీరు సహించబోము అన్నారు.కేసీఆర్ ఉన్నంత కాలం మా హక్కుల్ని హరించడం ఎవరివల్ల కాదన్నారు.నీటి వివాదం అడ్డంపెట్టుకుని చిల్లర రాజకీయం చేసే అలవాటు మాకు లేదన్నారు.

నర్సాపూర్ బి ఆర్ ఎస్ అభ్యర్థి కొడుకు పై దాడి..

నర్సాపూర్ (హత్నూర), నవంబర్ 30, మన సాక్షి:

బీఆర్ఎస్ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి చిన్న కొడుకు వాకిటి శశిధర్ రెడ్డి పై గురువారం దాడి. వివరాలకు వెళితే ఇలా ఉన్నాయి
కారు అద్దాలు ధ్వంసం చేసిన కౌడిపల్లి మండలం లింగంపల్లి బిట్ల తండా కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామంలో పోలింగ్ బూత్ ఉందని వెళ్లిన శశిధర్ రెడ్డి లేకపోవడంతో కారులో వెనుతిరిగారు . గ్రామస్తులను మభ్యపెట్టడానికే వచ్చారన్న అక్కసుతో బండరాళ్లతో కారుపై దాడి చేయగా కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి.తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శశిధర్ రెడ్డిని సురక్షిత ప్రాంతానికి తరలించారు.కాంగ్రెస్ నాయకులు ఓడిపోతామన్న అక్కసుతో తమపై దాడికి యత్నించారని శశిధర్ రెడ్డి తెలిపాడు.

కవితపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు

హైదరాబాద్, నవంబర్ 30 , మన సాక్షి:

భారాస ఎమ్మెల్సీ కవిత ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ తెలిపారు.బంజారాహిల్స్‌లోని డీఏవీ స్కూల్ పోలింగ్ స్టేషన్‌లో కవిత ఓటుహక్కు వినియోగించుకున్నారు.
అయితే ఆమె మీడియాతో మాట్లాడుతూ భారాసకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారని.. ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘనగా పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీ ఈసీకి ఫిర్యాదు చేసింది. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) వికాస్‌రాజ్ దృష్టికి తీసుకెళ్లి నిబంధనల ప్రకారం కవితపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు నిరంజన్ తెలిపారు.

పోలింగ్ విధుల్లో పాల్గొన్న ఉద్యోగి మృతి

సంగారెడ్డి , నవంబర్ 30, మన సాక్షి

ఎన్నికల పోలింగ్ విధుల్లో ఉన్న ఓ ఉద్యోగి గుండెపోటుతో మృతి చెందారు. తెలంగాణలో ఎన్నికల పోలింగ్ గురువారం జరుగుతుంది. సుధాకర్ (48) కొండాపూర్ వెటర్నరీ విభాగంలో అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. పోలింగ్ సిబ్బంది అతనికి విధులు కేటాయించారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ లోని పోలింగ్ బూత్ నెంబర్ 248లో సుధాకర్ పోలింగ్ సిబ్బందిగా కేటాయించటం జరిగింది. పోలింగ్ బూత్ సెంటర్ లో ఏర్పాట్లు చేసుకుంటున్న సమయంలో తెల్లవారుజామున.. గుండెల్లో నొప్పి ఉందంటూ స్పృహతప్పి పడిపోయాడు. మిగతా సిబ్బంది వెంటనే.. సమీపంలోని పటాన్ చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు స్పష్టం చేశారు డాక్టర్లు. విషయం కుటుంబ సభ్యులకు తెలియజేసిన అధికారులు.. సుధాకర్ మృతదేహాన్ని వారికి అప్పగించారు. పోలింగ్ విధుల్లో ఉద్యోగి మరణంతో.. మిగతా సిబ్బంది కన్నీటి పర్యంతం అయ్యారు.